01ATP18FF.qxd:01ATP18FF.qxd 19/10/22 10:47 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 19 అక్టోబర్ 2022 పేజీలు : 04

# అనంతపురం వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**- అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి డిమాండ్**

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

గతంలో ఎన్నడూ లేనంతగా గతవారం రోజులుగా అనంతపురం పట్టణం పరిసర ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో కులమత వర్గాలకు అతీతంగా అనేక రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థ సంఘాలు అవే సంస్థ పాత్రికేయులు తదితరులు అనేక రకాల సహాయ సహకారాలు అందించినందుకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. కానీ వరదల వల్ల పలు కాలనీలు వరదల నుంచి కోలుకోలేకపోవడం బాధాకరమన్నారు. వేల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడంలో విఫలమైందని పేర్కొన్నారు. వరదలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబానికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాల్లో నిర్లక్ష్యం లేదా అలసత్వం వహించిందా లేదా అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. వరద బాధిత కుటుంబాలకు సంబంధించిన లెక్కలకు ప్రభుత్వ లెక్కలకు పొంతనలేదని సుమారు 5,116 కుటుంబాలు అని ఒకసారి ప్రస్తుతం 2,882 కుటుంబాలని మరొకసారి ముఖ్యంగా ఆదర్శనగర్ సుందరయ్య కాలనీ బి.యన్.రెడ్డి జిఎం కాలనీలో 382, చంద్రబాబునాయుడు కొట్టాలు పార్వతమ్మ కాలనీ ఆజాద్ నగర్ బిజెపి కాలనీలో 942, ఏ.నారాయణపురం, రాజీవ్‌కాలనీ పాపంపేట కురుగుంట కాలనీ 373, రజకనగర్ రంగస్వామి కాలనీ, జన్మభూమి నగర్ 5వ రోడ్డు అరుణోదయ కాలనీ 586 మంది కుటుంబాలు వరదల్లో నష్టపోయారని పేర్కొనడంపై అభ్యంతరం తెలిపారు. మొత్తం 2,882 కుటుంబాలు కుటుంబాలు నష్టపోయారని అధికారికంగా ఎక్కడైనా ప్రకటించారా..పత్రిక ముఖంగా తెలిపారా అని ప్రశ్నించారు. వరదల్లో రాజకీయాలు చేయడంపై ఆవేదన చెందారు. అదే విధంగా వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు వ్యాపారస్తులు ఉద్యోగులు రాజకీయ ప్రముఖులు నాయకులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వరద బాధితులకు అండగా ఉండాలని కోరారు.


**అక్రమ కట్టడాల కూరల్చివేతపై నిర్లక్ష్యం, బ్రిడ్జిల నిర్మాణంలో అవకతవకలు :**

అనంతపురం నగరంలో అక్రమ కట్టడాలను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వం నగర ఎమ్మెల్యేపై ఉందని పేర్కొన్నారు. రాజకీయ, కుల మతాలకు అతీతంగా వివక్షతకు తావు లేకుండా వైకాపా పార్టీ అయినా, తెలుగు దేశం పార్టీ అయినా అని చూడకుండా వాగులు వంకలుపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు అనుగుణంగా బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# వరద బాధితులకు కొండంత అండగా నిలిచిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**- 600 కుటుంబాలకు ఒక్కొ ఇంటికి రూ.3వేలు, 25 కెజిల సన్న బియ్యం, 12 రకాల నిత్యావసర సరుకులు**

**- ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి సొంత నిధులు రూ.24 లక్షలు, దాతల సహాకారంతో మరో ఆరు లక్షలతో సాయం**


వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తదితరులు



**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో**

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, మరువలు పారాయి. వాగులు, వంకలు ప్రవహించడం వల్ల అనంతపురం రూరల్‌మండలం సుందరయ్య కాలనీ, ఆదర్శ నగర్, జాకీర్ కొట్టాలు, దండోరాకాలనీ, ఐజయ్య కాలనీ, బిఎస్ఆర్ కాలనీల్లో 854 కుటుంబాలు వరదల వల్ల నష్టపోయాయి. ఇందులో 600 ఇళ్లల్లోకి పూర్తిగా నీరు వచ్చి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వీరందరికీ నేనున్నా నంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కొండంత అండగా నిలిచారు. ప్రభుత్వం చేసిన సాయంతో సంబంధం లేకుండా తన సొంత నిధులు రూ.24 లక్షలు ఖర్చు చేశారు. ఒక్కొ ఇంటికి రూ.3వేలు నగదు, 25కెజిల సన్నబియ్యం అందజేశారు. మంగళవారం స్వయంగా ఎమ్మెల్యే ఆయా కాలనీల్లో పర్యటించి ఆయన చేతులమీదుగా బాధితులకు పంపిణీ చేశ్వారు. అలాగే ఎస్వీ విద్యా సంస్థలు, సివి రామన్ కళాశాల యాజమాన్యాల సహకారంతో రూ.6లక్షలు ఖర్చు చేసి 12 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా వంతుగా బాధితులకు గోరంత సాయం అందించాను. ప్రభుత్వం పంపిణీ చేసిన ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులకు అదనంగా ఈసాయం చేస్తున్నామన్నారు. వరదల సమయంలో మా పార్టీ శ్రేణులు మూడు రోజులపాటు నిద్రాహారాలు మానేసి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు కష్టపడ్డారన్నారు.

**టిడిపి అజెండానే.. పవన్‌కళ్యాణ్ అజెండా..! :**

జనసేనాని పవన్‌కళ్యాణ్‌పై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెలుగు దేశం పార్టీ అజెండానే పవన్‌కళ్యాణ్ జెండా. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రచారం చేయాలనే సద్బుద్ది ఆ ఛానళ్లకు లేదు. అమరావతి రాజధానిలో పెట్టుబడులు పెట్టినటువంటి మీడియా సంస్థల యజమానులను పవన్ అడుగుతున్నాడు. ఈ మీడియా సంస్థలన్నీ చంద్రబాబుకు బాగా ఉదేవే. నిజాలను అపద్దాలుగా ప్రచారాలు చేసేవి. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని వెలుగులోకి రాకుండా ఎల్లోమీడియా అడ్డుకుంటోంది. అమరావతిలోని 29 గ్రామాల రైతులకు చంద్రబాబు చేసినటువంటి మోసాలను కప్పేసి, అమరావతి రాజధాని చంద్రబాబుతోనే సాధ్యం. ఆయనైతేనే చేస్తారనే బాకాలు ఊదే ఛానళ్ల అవి. వన్ ఎల్లో మీడియా చేతుల్లో ఉన్నారు. వారి అజెండానే పవన్‌అజెండా. వందమాటలు వైఎస్ఆర్‌సిపి తిట్టినా ఒక మాట కూడా టిడిపి తిట్టడు. అందుకోసమే దత్తపుత్రుడు సినిమాలు తీసుకుంటూ సమయం దొరికినప్పుడు అమరావతికి అనుకూలంగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతాడు. వైఎస్ జగన్‌ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆదాయాల్ని పెంచుతూ దుబారా లేకుండా చేస్తున్నారు. గత ప్రభుత్వంఓ మాదిరి అమరావతిలో చదరపు అడుగు 10వేల ఖర్చు పెట్టించ లేదు. టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో చదరపు అడుగుకు 2200 ఖర్చు పెట్టించలేదు. నిజాయితీగా దోపిడిని అరికటడుతున్నాడు కాబట్టే సంక్షేమ పథకాల ద్వారా పేదల బ్యాంకు ఖాతాల్లోరూ.2లక్షల కోట్లు జమా చేసి వారిని ఆర్థికంగా దుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతికి రాచబాటలు వేస్తున్న జగన్


గడపగడపకులో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే

**కదిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రగతికి రాచబాటలు వేస్తున్నారని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఎగువపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని భగీరథపల్లి, మల్లెమొల్లపల్లి, నల్లగుట్లపల్లి తాండాలలో ఎమ్మెల్యే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామ ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామస్తులతో ఎమ్మెల్యే మమేకమై గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలతో ఆరా తీశారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారమార్గం చూపిస్తూ ముందుకు సాగారు. గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లను నిర్మాణం చేపట్టాల్సిందిగా ప్రజలు కోరగా ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీర్‌కు ఆదేశించారు. రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని మార్చాలని ప్రజలు కోరగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ స్థంభాలు మార్చాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆదేశానుసారం నేడు ఎగువపల్లిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా చేపట్టలేదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందచేయడమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటికి చేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్; జడ్పిటిసి రాధాబాయి, మండల కన్వీనర్ ప్రకాష్; జిల్లా అగ్రి బోర్డు మె ంబర్ సుధీర్‌రెడ్డి, సర్పంచ్‌లు శుభలేఖవిశ్వనాథ్, మణికంఠనాయక్; ఇర్షాద్, నారాయణనాయక్; ఎంపిడిఓ సుధామణి, ఇన్‌చార్జ్ డిఎల్‌పిఓ ఐసి అంజినప్ప, తహశీల్దార్ ముకుంద తదితరులు పాల్గొన్నారు.


మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

# బస్సులన్నీ పామిడికి వెళ్ళాల్సిందే


బస్సు పామిడి బస్టాండ్‌కు వెళ్ళాలని వై.జంక్షన్‌లో డ్రైర్‌కు సూచిస్తున్న కంట్రోలర్

## వార్త ప్రభావం

**పామిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సులన్నీ పామిడి బస్టాండ్‌కు వెళ్ళాల్సిందేనని ఈక్రమంలో గుంతకల్లు-అనంతపురం, గుత్తి-అనంతపురం సర్వీసులన్నీ అక్కడ ఉన్నటువంటి చార్టు నందు సంతకం చేయాలని లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరుగుతుందని గుంతకల్లు డిపో మేనేజర్, గుత్తి ట్రాఫిక్ సూపరెండెంట్ బస్సుల డ్రైవర్లు కండెక్టర్లను ఆదేశించారు. పేరుకే రెండవ ముంబాయి.. బస్సులన్నీ బైపాసే.. కొత్తబస్టాండ్ వరకూ బస్సులు నడవండి.. ఆర్థికంగా నష్టపోతున్న పామిడిని ఆదుకోండి.. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.. అంటూ మంగళవారం 'వార్త'లో కథనాన్ని ప్రచురించటంతో స్పందించిన వారు ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులన్నీ పామిడి బస్టాండ్ వరకూ రాకపోకలు కొనసాగుతాయని మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామని తెలియజేశారు. ఆయాడిపోల బస్సులు పామిడి బస్టాండ్ వరకూ రాకపోకలు కొనసాగేలా వై.జంక్షన్ వద్ద కంట్రోలర్ ఖాజాపీర బస్సులను పట్టణంలోకి వెళ్ళాలని డ్రైవర్లు, కండక్టర్లకు సూచిస్తుండగా గుత్తి ట్రాఫిక్ సూపరెండెంట్ రమణమ్మ, కంట్రోలర్ అసెన్ బస్టాండ్ వద్ద చార్టును పెట్టించి వాటి నెంబర్లను నమోదు చేయిస్తూ బస్సుల రాకపోకలను పరిశీలిస్తుండటం గమనార్హం. బస్టాండ్ వదనున్న చార్టు నందు ప్రతి సర్వీసు నెంబర్, కండక్టర్ సంతకం ఉండాలని చార్టులో నమోదు కాని బస్సుల డ్రైవర్లు, కండక్టర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరుగుతుందని వారు వెల్లడించారు. ఇదిలావుండగా అనంతపురం రీజనల్ పరిధిలోని ఆర్టీసీ డిపోల బస్సులన్నీ పామిడి పట్టణంలో రాకపోకలు కొనసాగించేలా రీజనల్ మేనేజర్ ఆయాడిపోల మేనేజర్లకు ఆదేశాల్సివాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఆర్టీసీ బస్సులన్నీ బైపాస్‌లో వెళ్తున్న కారణంగా ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ కథనాన్ని ప్రచురించటం అందుకు ఆర్టీసీ అధికారులు స్పందించి పామిడిలో బస్సుల రాకపోకలను పునరుద్దరించటంపై పట్టణ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ 'వార్త'కు కృతజ్ఞతలు తెలియజేశారు.


పామిడి బస్టాండ్‌కు వస్తున్న బస్సు

# కేజీబీవీ తనిఖీలకు వెళ్ళిన అధికారులకు బెదిరింపులు...!

**- క్రమశిక్షణ తప్పుతున్న పలువురు ఎస్‌వోలపై తూతూ మంత్రంగా చర్యలు**




**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

పేద విద్యార్థినీలు ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేజీబీవీల తనిఖీలకు వెళ్ళిన సమగ్రశిక్ష అధికారులపై కేజీబీవీ ఉద్యోగులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతే కాకుండా కేజీబీవీల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను ఫోటోలు తీశారని, అక్కడ అక్రమాలు జరుగుతన్నాయనే ఆరోపణలపై వార్తలు వ్రాసిన విలేఖర్లపై కూడా బెదింపులకు దిగుతుండటం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్ష పరిధిలో 62 కేజీబీవీలున్నాయి. ఇటీవల కాలంలో నిజాయితీ గల సమగ్రశిక్ష సిఎంవో ఓబుళపతి ఏపీసీ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం కేజీబీవీకి తనిఖీకి వెళ్ళారు. అక్కడ పలు లోపాలను గుర్తించి ఏపీసీ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో కేజీబీవీలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు ఆ సిఎంవో మమ్మల్ని దురుసుగా ప్రవర్తించారని అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పుడు అధికారులు వెంటనే ఆ ఫిర్యాదుపై విచారణ చేశారు. ఆ విచారణలో ఆ సిఎంవో ఎలాంటి తప్పు చేయలేదని తేలింది. దీనిని బట్టి చూస్తే ఆ సిఎంవోను కావాలనే బెదిరించినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. దీంతో ఆయన అక్కడ పనిచేయడానికి ఇష్టలేక మాతృశాఖకు వెళ్ళడానికి లెటర్ పెట్టుకున్నారు. అంతే కాకుండా గతంలో సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ కేజీబీవీల తనిఖీలకు వచ్చి అక్కడ గుర్తించిన లోపాలపై అందరి ముందు మమ్మల్ని తిడుతున్నారని దాదాపు 25 మంది ఎస్‌వోలు జిల్లా సమగ్రశిక్ష కార్యాలయానికి వచ్చి అక్కడ అసిస్టెంట్ జీసీడీవో కవితకు ఫిర్యాదు ఇచ్చారు. అంతే కాకుండా బ్రహ్మసముద్రం కేజీబీవీలోకి ఇద్దరు స్థానిక విలేఖర్లు వెళ్ళి అక్కడ అధ్వాన్నంగా, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను ఫోటోలు తీసి సమగ్రశిక్ష అధికారులకు పంపించారు. ఆ అధికారులు ఆ కేజీబీవీ ఎస్‌వో ఫోటోలు పంపించి కేజీబీవీని శుభ్రంగా ఉంచుకోవాలని మందలించారు. దీంతో ఆ ఎస్‌వో ఓ విలేఖరిని వదిలేసి, మరొక విలేఖరిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆఖరికి పోలీసులను కూడా తప్పుదావ పట్టించి ఆ విలేఖరిపై కేసు నమోదు చేయించినట్లు సమాచారం. కేజీబీవీలోకి ఇద్దరు వెళ్ళినప్పుడు ఒకరిని వదిలేసి మరొకరిపై మాత్రమే కేసు పెట్టడాన్ని చూస్తే ఆ ఎస్‌వో ఏకపక్షంగానే కావాలనే ఆ విలేఖరి పట్ల బెదిరింపులకు దిగినట్లు అర్థం అవుతోంది. అంతే కాకుండా గతంలో పలు కేజీబీవీల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై ఓ పత్రికలో కథనం వచ్చింది. ఆ కథనంపై విచారణ చేస్తే తమపై చర్యలు తీసుకుంటారనే భయంతో ఆ వార్త రాసిన విలేఖరి తమకు రాత్రి పూట వాట్సాఫ్‌ల్లో అసభ్యంగా మిస్సేజ్‌లు పంపిస్తున్నారనే తప్పుడు ఆరోపణలతో కొందురు ఎస్‌వోలు అప్పటి జిల్లా కలెక్టర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించి ఆ ఫిర్యాదుపై పోలీసు విచారణ వేయగా...అదంతా అవాస్తవమని పోలీసు అధికారులు నివేదిక అందజేశారు. దీనిని బట్టి చూస్తే ఆ ఎస్‌వోలు వార్త రాసిన విలేఖరి పట్ల బెదిరింపులకు దిగినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది ఎస్‌వోలు, ఉద్యోగులు క్రమశిక్షణ తప్పి ప్రవర్తిస్తున్నారని తెలుస్తోంది. ఇలా క్రమశిక్షణ తప్పిన ఎస్‌వోలు, ఉద్యోగులపై జిల్లా సమగ్రశిక్ష అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలా వ్యవహరిస్తున్నారని, కనీసం ఇప్పటికైనా జిల్లా సమగ్రశిక్ష అధికారులు స్పందించి క్రమశిక్షణ తప్పుతున్న ఎస్‌వోలు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. అయితే సంబంధిత ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయంపై సమగ్రశిక్ష ఏపీసీ కె.తిలక్ విద్యాసాగర్‌ని వివరణ అడగగా....గతంలో జరిగిన విషయాలు ఇప్పుడెందుకని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

# ప్రజలకు మేలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి

**- అన్ని ప్రాంతాల అభివృద్దే సీఎం జగన్ సంకల్పం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**


లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


చిరు వ్యాపారులతో సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్రంలో ప్రజా ఆమోదం లేదని, గత ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోవడమే ఇందుకు నిదర్శనమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్‌లో మంగళవారం స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్న తపన తప్పా ప్రజలకు మేలు చేయాలన్న ఆకాంక్ష ఏ మాత్రం లేదన్నారు. గతంలో జనసేన టీడీపీ, బిజెపికి మద్దతు ఇచ్చి ఐదేళ్లపాటు వారు అధికారంలో ఉన్నా రాష్ట్ర అభివృద్ధిపట్ల, ప్రజా సంక్షేమం పట్ల ఏ ఒక్క నాడూ ఐదేళ్ల పాలనలో ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. నేడు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార వికేంద్రీకరణకు ప్రయత్నం చేస్తుండటం అందుకు మద్దతుగా విశాఖ వాసులు నిర్వహించిన సదస్సు విజయవంతం కావడంతో ఓర్వలేని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన వ్యక్తిగత కక్షతో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పవన్‌కళ్యాణ్ వైసీపీ విముక్తి నినాదం ఎందుకు చేస్తున్నారని, అన్ని వర్గాలు సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నందుకా, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని చేరువ చేస్తున్నందుకా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకా వైసిపి విముక్త ఆంధ్ర ప్రదేశ్ కావాలని ఆయన ప్రశ్నించారు. ఎవరో వ్యక్తిగత అజెండాతో నపిచేస్తున్న పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మూడేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు గడప వద్దకే చేరాయన్న ఆనందంతో ఉన్నారని వైసీపీ ప్రభుత్వంతోనే మాకు మేలు జరుగుతుందన్న భావన ప్రజల్లో ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వైసీపీ ప్రభుత్వంకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓ బిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, బిసి రమేష్‌గౌడ్, పోతులయ్య, చిరంజీవి, ఉమ్మడిమదన్‌మోహన్‌రెడ్డి, ఆరెకటిక సంఘం నేతలు దివాంజీ, నాగేంద్ర, సంపంగి రాయుడు, గోవిందు, చంద్రనాయక్, రామయ్య, కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, లీలావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

02ATP27.qxd:02ATP27.qxd 19/10/22 9:51 PM Page 1



## రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



స్పందించిన ట్రాఫిక్

**పరిగి అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మోతుకపల్లి సేవామందిర్ మధ్య గల పెన్నానది వంతెనపై దాదాపు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. వరదల కారణంగా పట్టణ సమీపంలోని ఎంపిడిఒ కార్యాలయం, కొట్నూరు, శ్రీకంఠపురం రోడ్లలో నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో హిందూపురం పట్టణం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు మోతుకపల్లి, సేవామందిర్, పరిగి మీదుగా వెళ్లాలి. అటు నుండి వచ్చే వాహనాలు, పట్టణం నుండి వెళ్లే వాహనాలు ఒకేదారి గుండా వస్తుండడంతో మోతుకపల్లి నుండి కొడిగెనహళ్లి వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. హిందూపురం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

## అనారోగ్యంతో వైద్యురాలు మృతి



పద్మావతమ్మ (ఫైల్‌ఫోటో)

**హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త** పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు పద్మావతమ్మ (70) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన పదా ్మవతమ్మకు కుటుంబసభ్యులను బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అడ్మిట్ చేసి చికిత్సలు అందిస్తుండగా అమె అక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పద్మావతమ్మ మృతి పట్ల పలువురు వైద్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## మరువలో అదుపుతప్పిన వాహనాలు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



అదుపు తప్పిన బస్సు



వరదలో పడిపోయిన ఆటో

హిందూపురం నుండి పెనుకొండకు వెళ్లే మార్గంలో చౌడేశ్వరికాలనీ సమీపం వద్ద, కొట్నూరు వద్ద మరువ ఉధృతిలో ఎక్కువగా వుంది. మరువ దాటేందుకు యత్నించి మంగళ వారం ఒక బస్సు అదుపుతప్పి పక్కకు ఒరగగా మరో ఆటో వరదలో పడిపోయింది. వెంటనే అక్కడున్న స్థానికులు గమనించి ఆటోలోని ప్రయాణీకులకు కిందకు దింపి ఆటో, బస్సును తాడు సాయంతో బయటకు లాగారు.

## దారి చూపండి.. బస్సు సౌకర్యాన్ని కల్పించండి



పార్టీలకు అతీతంగా ధర్నా చేస్తున్న ప్రజలు, నాయకులు

**బెలుగుప్ప, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలో గుండ్ల పల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు మంగళ వారం రోజు బైపాస్ హైవే పై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి గ్రామప్రజలు, నాయకులు మాట్లాడుతూ.. రెండు నెలల నుంచి మా గ్రామానికి దారి లేక బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కావున వెంటనే మాకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. బస్సులు రావడానికి ఇబ్బందిగా ఉండటం వల్ల రోడ్డు నిర్మాణాన్ని నిర్మించాలని ఉన్నతాధికారులు కలగజేసుకుని రోడ్డును ఏర్పాటు చేసి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఎస్సై రామకృష్ణయ్యకి వినతిపత్రం అందజేశారు. అందులో భాగంగా ఈ ధర్నా కార్యక్రమంలో గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. వెంటనే గుండ్లపల్లి గ్రామవాసులకు దారిచూపించి బస్సుసౌకర్యాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకట రెడ్డి, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, దేవప్ప, వీరాంజినేయులు, మారెక్క, లక్ష్మిదేవి, శకుంతలా బాయి, శివ, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## టపాసు విక్రయ దారులతో సమావేశం

### - ప్రభుత్వ నియమనిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ డివిజన్ అధికారి

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** రాబోయే దీపాశలి పండుగను పురస్కరించుకుని మంగళవారం రెవెన్యూ డివిజన్ అధికారి కళ్యాణదుర్గం వారి కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ అధికారి ఏ.నిశాంత్‌రెడ్డి వారి ఆధ్వర ంయలో టపాసుల విక్రయ దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విక్రయదారులకు టపాసుల అమ్మకంపు ధరల గురించి, టపాసుల దుకాణముల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఆర్‌డిఓ వివరించారు. ఈ సమావేశంకు కళ్యాణదుర్గంతహశీల్దారు, సిఐ, ఫైర్ ఆఫీసర్, మున్సిపల్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి హాజరై టపాసుల విక్రయ దుకాణాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు కూడా చట్టపరమైన నిబంధనలు గురించి తెలియజేశారు.

## 200 రోజులు పూర్తి చేసుకున్న పది రూపాయల భోజనం



భోజనం వడ్డిస్తున్న డాక్టర్ పత్తి హిమబిందు

**గుంతకల్లు టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** స్థానిక సాయికృష్ణ నర్సింగ్‌హోం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేదలకు పది రూపాయల భోజనం కార్యక్రమానికి మంగళ వారంతో 200 రోజులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా టిడిపి అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పేదలకు భోజనం వడ్డించి వారితో మమేకమయ్యారు. మరిన్ని రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## స్టేట్‌బ్యాంకు ఆధ్వర్యంలో గృహరుణ మేళా



ఖాతాదారులతో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

**గుంతకల్లు టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** భారతీయ స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం గృహ రుణ మేళా ఏర్పాటు చేశారు. 17,18,19 తేదీల్లో మూడు రోజుల పాటు బ్యాంకు ముందు మేళా నిర్వహిస్తున్నట్లు చీఫ్ మేనేజర్ కె.శేషశ్రీనివాసులు తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు, ప్రీ పేమెంట్ ఫెనాల్టీ లేకుండా రుణాలు అందించడం జరుగుతుంద న్నారు. 30 సంవత్సరాల వరకు రుణ చెల్లింపు సదుపాయంతో మహిళా రుణగ్రహీతలకు 0.05 శాతం వడ్డీ రాయితీ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నా రు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిబిడి మేనేజర్ హరిప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్లు భరత్‌కుమార్, సుబ్రమణ్యం, సీనియర్ అసోసియేట్ నరేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు హెచ్‌బి కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న ఆశావర్కర్లకు డాక్టర్ చల్లాశ్రీలక్ష్మి హెచ్‌బి కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామీణప్రాంతాల్లోగల నిరుపేదలైన గర్భవతులు, బాలింతలు, కిషోర్‌బాలికలు, చిన్నపిల్లలు రక్తహీనత నివారించడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇస్తున్న హెచ్‌బి కిట్లను ఆశావర్కర్లు వారివారి పరిధిలోగల గ్రామాల్లో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి అందజేయాలని వారు తెలిపారు. హెచ్‌బి కిట్లు తప్పనిసరిగా మహిళలకు అందించాలని ప్రభుత్వ ఆదేశాల ఉన్నాయని పిహెచ్‌ఎన్ శ్రీలత అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎఎన్‌ఎం జైనాబీ, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడిసిసి బ్యాంకు ఖాతాదారులతో సమావేశం



మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ లిఖిత

**కణేకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** కణేకల్లు రూరల్ బ్యాంకులో పిఎసిఎస్ చైర్మన్ పైనేటి తిమ్మప్ప అధ్యక్షతన మంగళవారం రూరల్ బ్యాంకు ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా ఎడిసిసి బ్యాంకుచైర్మన్ లిఖిత మ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించడానికి ఏడిసిసి బ్యాంకు సిద్దంగా ఉందన్నారు. కావున రైతులు ఖాతాదారులు ఏడిసిసి బ్యాంకు సేవల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు, రైతులు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## చిగతుర్పిలో గడపగడపకు మన ప్రభుత్వం



ఎంపిడిఓ నరేంద్రకుమార్

**గుడిబండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో నేడు (బుధవారం) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొంటారని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరవ్వాలని తెలిపారు. అలాగే సర్పంచులు, ఎంపిటిసిలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరవ్వాలని కోరారు.

## సర్పంచ్‌ల నిధులు వాడుకోవద్దంటూ వినతిపత్రం అందించిన సర్పంచ్‌లు



వినతి పత్రం అందిస్తున్న సర్పంచ్‌లు

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 18 ప్రభా తవార్త, :** మండ లంలోని ఎంపిడీఓ కార్యాలయంలో మండలవాప్తం గావున్న సర్పంచ్‌ల సమావేశం నిర్వహించి సర్పంచ్ నిధులు 15 అర్థిక సంఘం నిధులను ప్రభుత్వం వాడుకో వడంపై సర్చించిన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి విడుదలఅయిన నిధులు విధ్యత్‌చార్జీల పేరుతో నిధులన్నీ వాడుకొంటే గ్రామాభివృద్ధి ఎలా చేయాలని మండిపడ్డారు.రెండు సంవత్సరాలు కావస్తున్నా చేసిన పనులకు బిల్లులు కావడంలేదని మండిపడ్డారు అనంతరం సర్పంచ్ నిధులు వాడుకోకూడదని ఎంపిడీఓకు వినతీ పత్రం అందించి మా అవేదనను ఉన్నతాదికారులకు చేరేలా చేయాలని తెలిపారు.గ్రామాలలో గ్రీన్ అంభాసిడర్‌లకు సర్పంచ్ నిధులలో జీతాలు చెల్లించడం కుదరదని కాదుఅని మా నిధులను వాడుకొంటే పరిణామం వేరేలావుంటుందని వినతీ పత్రంలో విన్నవించుకొన్నారు.

## రాహుల్ భారత్‌జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీనాయకులు

కాంగ్రెస్ ఎ ా రీ ట బలోపేతం చేసేందుకు ఆ పార్టీ ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో పాదయాత్రలో బ ా గ ం గా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఆలూరుకు మంగళవారం చేరుకోగా, ఆయన పాదయాత్రకు సంఘీభావంగా శ్రీసత్యసాయి జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లంనజీర్, ఓడిసి బాషా, బుక్కపట్నం బాబు, బెల్లం ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే 2024 ఎన్నికల్లో తమ పార్టీ ప్రజల్లో ఆదరణ పొందుతుందన్నారు. ఎఐసిసి మెంబర్ ఇమ్రాన్, పిసిసి మెంబర్ రాధాలను కలుసుకొని వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నట్లు తెలియజేశారు. పార్టీ అధికారంలోకి వస్తే నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అధిక ధరలను తగ్గించి, సామాన్యులకు అందుబాటులో ధరలను స్థిరకరిస్తామని తెలియజేసినట్లు వారు తెలిపారు.

## రాయితీతో పప్పుశనగ పంపిణీ



పప్పుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పేరూరు-2 గ్రామ సచివాలయ పరిధిలోని దుబ్బార్లపల్లి, పి.కొత్తపల్లి, పిఆర్ కొట్టాల, ఎగువపల్లి గ్రామాలలో నల్లరేగడి నేలలు కలిగి ఉన్న రైతులకు 25శాతం రాయితీతో పప్పుశనగ పంపిణీ చేయడమైంది. క్వింటా పూర్తి ధర 6456 కాగా 25శాతం రాయితీ, 1614 పోను ఒక క్వింటాకు రైతు 4842 చెల్లించవలెనని మండల వ్యవసాయ అధికారి మురళీకష్ణ తెలిపారు. కాగా ఒక్కో రైతుకు గరిష్ఠంగా 5 బ్యాగులు ఇస్తున్నామని 25 కెజిల బ్యాగు ధర 1211 ఉందని తెలిపారు. నల్లరేగడి నేలలు కలిగి ఉన్న రైతులు మాత్రమే అర్హులని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి వి.సుజత ఆదిరెడ్డి, సర్పంచు సరస్వతి రాజేష్, వైస్ ఎంపిపి క్రన్న, మండల అగ్రిఅడ్వైజరీ బోర్డు చైర్మన్ జిలకర నరసింహారెడ్డి, ప్రజాప్రతినిధులు, యుఎస్‌ఎ కావే, రైతులు పాల్గొన్నారు.

# వైసిపి కేసులకు బెదిరేది లేదు

### - 2024 ఎన్నికలే జగన్‌కు చివరి ఎన్నికలు - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

### - పల్లె సమక్షంలో తెదేపాలోకి చేరిన 32 వైసిపి కుటుంబాలు



టిడిపిలోకి చేరిన వైసిపి కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**బుక్కపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై వైసిపి ఎన్నికేసులు పెట్టిన బెదిరేది లేదని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పి.కొత్తకోటలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం నందు పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో సుమారు 32 కుటుంబాలు వైసిపి ఉండి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. అంతకుముందు కొత్తకోటకు విచ్చేసినటువంటి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ఊరేగింపు, డప్పులు వయాఇస్తూ, బాణాసంచా పేలుస్తూ యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ పూలవర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు. దీంతో కొత్తకోట పసుపు మయంగా మారింది. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కార్యకర్తల్లో తాను ఉన్నానని, వారిని రక్షించుకునేందుకు అవసరమైతే తాను కూడ జైలుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. వైసిపి తాటాకు చప్పుళ్ళకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్నడూ భయపడరని, కష్టాల్లో ఉన్న టిడిపికి అండగా నిలిచి కేసులు ఎదుర్కొన్న కార్యకర్తల త్యాగాలు వృద్ధాకావన్నారు. త్యాగాలకు సిద్ధమైన కార్యకర్తలకు భవిష్యత్తులో పెద్దపీట వేస్తామని, 2024 ఎన్నికలే జగన్‌కు చివరి ఎన్నికలు కానున్నట్లు జ్యోష్యం చెప్పారు. అమరావతి రాజధాని కోసం పాదయాత్ర చేస్తున్న రైతులను అడ్డుకుంటే జగన్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని హెచ్చరించారు. కొత్తకోట గ్రామం టిడిపి కంచుకోటగా మారనుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని, కొత్తకోట నుండి నారసింపల్లికి, మదిరేబయలుకు, యర్లంపల్లి నుడి నారసింపల్లికి రహదారి ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.

**తెదేపాలోకి చేరిన వైకాపా నాయకులు**

తలారి చిన్న కేశవప్ప, కృష్ణయ్య, చంద్రప్ప, సన్నాప్పయ్య, కదిరిగాని రాము, ధూపం పల్లి కేశవప్ప, చెన్నప్ప, కుళ్ళాయప్ప, సాకే చిన్నికృష్ణ, అనిత, శేషం నల్లప్ప, చిట్రకుంటపల్లి నాగేంద్ర, శివమ్మ, మంగమ్మ, రాధమ్మ తదితర కుటుబాల వారు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, సామకోటి ఆదినారాయణ, గంగాధర్, రవీంద్ర, నారాయణమ్మ, లావణ్య, గోపాల్, బాలు, గూనిపల్లి రవీంద్రారెడ్డి, రవిచంద్రారెడ్డి, వెంకటరాముడు, మల్లిక, డీలర్ అంజి, నారాయణ స్వామి, చంద్ర, తలారి చంద్ర, సూరి, రెడ్డప్ప, కేశవయ్య, నల్లప్పనాయుడు, సుధీర్, నల్లమాడ మండలం నారాయణ స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రమణ, స్థానిక టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు కోతకు గురైన రైతులను ఆదుకోవాలి

### - జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ



పంట పొలాలను సందర్శించి మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త** ఎగువన ఉన్న కర్ణాటక ప్రాంతంలో భారీ వర్షాలు కురవడం వల్ల చిత్రావతి నది ఉప్పొంగి నది ఒడ్డున సాగుచేసిన పంటలు నీళ్ళపాలయ్యాయని, అటువంటి పంటలను అధికారులు సందర్శించిన దాఖలాలు లేవని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారయణ తెలియజేశారు. మంగళవారం పుట్టపర్తి పట్టణ పరిసరాల్లో వర్షాల ధాటికి పాడైన పంట పొలాలను ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వారం రోజులుగా వర్షాలు అధికం కురవడం కారణంగా చిత్రావతి పెద్ద ఎత్తున ఉప్పొంగి చుట్టు ప్రక్కల పంట పొలాల రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారన్నారు. అహర్నిశలు శ్రమించే రైతే దేశానికి వెన్నెముక అని, అలాంటి రైతు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం మెతుకు రాదని, అలాంటి రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నీళ్ళపాలు అయ్యాయని అవేదన వ్యక్తం చేశారు. అయితే ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పంట పొలాలను సందర్శించిన దాఖలాలు లేవని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు తగిన నష్టపరిహారం అందించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ వైపు అతివృష్టి,మరోవైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనేఉందని, వర్షాలు, వవిత్తనాలు, ఎరువులు, బ్యాంకు రుణాల ఇలా ప్రతి దానికి రైతులు ఒత్తిళ్ళకు గురికావాల్సి వస్తోందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి పరిస్థితి రైతులకు రాకుండా అధికారులు మెరుగైన సేవలు అందించి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తినియోజకవర్గ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, పుట్ల గంగాద్రి, పుట్ల చిన్నగంగన్న, ఆరో వార్డు ఇన్‌చార్జ్ బేకరీ ఆయుడు, మాదినేని మురళీ, టిఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు నాగేంద్ర, నడిపి గంగన్న, శివమ్మ, ఆదినారాయణ, ఆంజనేయులు, చలపతి, నరసింహులు, టి.సత్యం, డ్రైవర్ గంగన్న,నాగలక్ష్మి, శాంతమ్మ, నాగలక్ష్మమ్మ, సుధాకర్, గంగాద్రి, తదితరులతో పాటు రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 18 ప్రభాతవార్త, :** మండలవాప్తంగా ఈ క్రాప్‌బుకింగ్ చేసిన పనితీరును జిల్లా వ్యవసాయాది కారి చంద్రనాయక్ మంగళవారం పరిశీలించారు. రైతుల పోలాలలోకి వెళ్ళి ఈక్రాప్ బుకింగ్ చేసిన పంటలను పరిశీలించారు అనంతరం రైతులు వేసిన పంటల దిగుబడిని పరిశీలించి ఈ క్రాప్ బుకింగ్ విదానంను సమర్ధవంతంగా పూర్తిచేసిన అధికారులను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సరిత,అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## నాసన్ కంపెనీలో జార్ఖండ్ కూలీ మృతి

**గోరంట్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

బెంగుళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిలోని కేంద్ర ప్రభుత్వ అనుమతులతో పాలసముద్రం వద్ద నిర్మిస్తున్న నాసన్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న జార్ఖాండ్ కూలీ మృతిచెందినట్లు లేబర్ ఇన్‌చార్జ్ వెంకటరెడ్డి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెల రోజులుగా నాసన్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న జార్ఖాండ్ రాష్ట్రం చిత్ర గ్రామానికి చెందిన భువనేశ్వర్ సింగ్ (53) మంగళవారం ఉదయం విపరీతమైన దగ్గు రావడంతో కింద పడిపోయి వాంతులు చేసుకుని ఉండటంతో హుటాహుటిన అక్కడే ఉన్న అంబులెన్స్ వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని, జార్ఖాండ్ రాష్ట్రంలో ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు. కూలీ మృతిపై విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## సేవ్ ఏపీ.. సేవ్ అమరావతి..!

### - జనసేనానిపై కక్ష సాధింపు చర్యలు సిగ్గుచేటు

### - సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్

**మడకశిర టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** అమరావతి రైతులు చేసుప్తున్న మహా పాదయాత్రకు సంఘీభావం తెలియజేయడానికి వెళ్లిన ముస్లిం నాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటని సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేవంలో మాట్లాడుతూ.. అమరావతిని రాజధానిగా కొనసాగించాలంటూ మహాపాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులకు మద్దతుగా ముస్లిం మైనార్టీ నాయకులు రాజమండ్రి జాంపేట వద్ద సంఘీభావం తెలపడానికి వెళ్తున్న మైనార్టీ నాయకులను జగన్‌ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. రాష్ట్రం మేలు కోరి రాజధాని నిర్మాణం కోసం వేలాదిఎకరాలు ఇచ్చిన రైతులు రోడ్లపై పాదయాత్రను అడ్డుకోవడం మంచిదికాదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అంటూ ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలు వీడనాడి రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కి జనసైనికులపై అక్రమ నిర్బంధానికి ప్రయత్నించడం తగదని వీటిని తాము ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు ప్రతిపక్షాల నేతలపై కార్యకర్తలపై పెట్టాలని చూడడం సరికాదన్నారు. జనవాని కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వచ్చిన పవన్ కళ్యాణ్‌ని అన్నివిధాలా అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు.

